RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 58 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 21 బుధవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నూకం రాజు అన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోజు 30కి పైగా కొత్త అడ్మిషన్లు వస్తున్నాయని తెలిపారు. పాఠశాల లో వసతులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కోసం క్యూ కడుతున్నారని చెప్పారు. రాష్ట్ర విద్యాకమీషన్ చైర్మన్ మురళి పర్యవేక్షణలో పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పాఠశాల పూర్తిగా మారిపోవడం ప్రజలను ఆకర్షిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కావున తల్లిదండ్రులు గమంచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎండీ జానీపాషా, జంగయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి రాజీవ్ యువ వికాస్ పథకం



- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : ప్రతి నిరుపేద కుటుంబానికి రాజీవ్ యువ వికాసం పథకం రుణాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాల శేకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రతి నిరుపేద కుటుంబానికి రాజీవ్ యువ వికాస్ పథకం అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించాలని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. లబ్ధిదారులను అవతరణ ఉత్సవాలకు పిలిచి మంజూరు పత్రాలు అందజేస్తారని, ఆ లోపు దరఖాస్తు పరిశీలన చేస్తారన్నారు. వచ్చిన దరఖాస్తులు మండల స్థాయిలో జిల్లా స్థాయిలో ఎంపిక చేసి కలెక్టర్ డిఆర్డిఏ పిడిబిసి కార్పొరేషన్ ఈడీ మైనార్టీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ గిరిజన సంక్షేమ శాఖ శిశు సంక్షేమ శాఖ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉంటారన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతితో జిల్లా స్థాయి కమిటీ ఖరారు చేస్తుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువ వికాసం రుణాలు అందుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు.

## 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- 8 గంటల పని దినాలు అమలు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య
- గున్గల్ క్రీడా వ్యవసాయ క్షేత్రం వద్ద నిరసన



ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో, గున్గల్ క్రీడా వ్యవసాయ పరిశోధన క్షేత్రం వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘకాల ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. కార్మికులకు మాత్రం కనీస వసతులు ఇవ్వకుండా భద్రత కల్పించకుండా వారి హక్కులను కాలరాసే విధానాలను కొనసాగించడం ఇదేనా దేశభక్తి అని ప్రశ్నించారు. పార్లమెంటులో పూర్తి మెజార్టీ లేకపోయినా బూర్జువా పార్టీల సహాయంతో లేబర్ కోడ్ లను ఆమోదించుకుందని విమర్శించారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుంధని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ లను రద్దు చేసి, 8 గంటల పని దినాలు అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమ్మెకు కార్మికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ చందూ నాయక్, మండల నాయకులు కృష్ణ, రాములు, శేకర్, యాదయ్య, శివుడు, శ్రీకాంత్, రవి, శివకుమార్, ఆండాలు, నాగమణి, లక్ష్మమ్మ, యశోధ, విజయరాణీ, సుజాత, జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్ రోడ్డు కబ్జాకు గురి కాలేదు - కిరణ్ యాదవ్-

- ఆర్యవైశ్య సంఘం నేతలు రోడ్డు కబ్జా చేయలేదన్న కిరణ్ యాదవ్
- చిన్నపాటి భేదాభిప్రాయాలు కారణంగానే సమస్య ఉత్పన్నం అయిందని స్పష్టీకరణ
- గ్రామ పెద్దల సమక్షంలో ఇరు వర్గాల మధ్యన కుదిరిన సయోధ్యతో రోడ్డు సమస్యకు పరిష్కారం





రాజేంద్రనగర్, మే 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ కు సంబంధించిన రోడ్డు కబ్జాకు గురి కాలేదని స్కూల్ కమిటీ సభ్యుడు కిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. సరస్వతి శిశు మందిర్ రోడ్డుకు సంబంధించి స్కూల్ కమిటీ ఆర్యవైశ్య సంఘం సభ్యులకు మధ్యన సయోధ్య కుదిరిన నేపథ్యంలో రోడ్డు సమస్య పరిష్కారం అయిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు శంషాబాద్ మీడియాతో మాట్లాడిన కిరణ్ యాదవ్....ఇటీవల శ్రీ సరస్వతి శిశుమందిర్ రోడ్డు కబ్జాకు గురైనట్లుగా వచ్చిన ఆరోపణలపై స్పందించారు. సరస్వతి శిశు మందిర్ స్కూల్ కు వెళ్లే దారిని ఎవరూ కబ్జా చేయలేదని కిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. చిన్నపాటి బేధాభిప్రాయాల కారణంగా ఈ సమస్య తలెత్తిందని ఆయన చెప్పారు. ఆర్యవైశ్య సంఘం నేతలు స్కూల్ రోడ్డులో కబ్జా చేశారు అనడంలో వాస్తవం లేదన్నారు. రోడ్డు సమస్య పరిష్కారం విషయంలో గ్రామ పెద్దల సమక్షంలో ఇరు వర్గాల మధ్య రాజీ కుదిరిందని కిరణ్ యాదవ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ కు వెళ్లే దారి సమస్య పరిష్కారమైనట్లేనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సమస్య కాబట్టి పంతాలు పట్టింపులకు పోవడం భావ్యం కాదని కిరణ్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఇదే విషయాన్ని ఇటు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ కమిటీ అటు ఆర్యవైశ్య సంఘం నేతలు అంగీకరించారని చెప్పారు.సామరస్య పూర్వకంగా సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేసిన సభ్యులందరికీ కిరణ్ యాదవ్ కృతజ్ఞతలు చెప్పారు.ం

## జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

- జాతీయ పోటీలకు ఎంపికైన గీతా హర్షిణి ని అభినందించిన నాగా సీతారాములు,







ఖమ్మం: మే 20, ( నగర నిజం బ్యూరో ):కొత్తగూడెం చండీఘర్ లో ఈ నెల 25 నుండి 3 రోజుల పాటు జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఆర్ గీత హర్షిణి ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో 65 కేజీల బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో జాతీయస్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుపొంది జాతీయ పోటీలకు అర్హత సాధించిన గీతాహర్షిణి గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. గీత హర్షిణి జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 ఇంక్లైన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ నాగ సీతారాములు గీతాహర్షిణి ని అభినందించి సాలువ తో సత్కరించారు గీత హర్షిణి కి పోటీలలో పాల్గొనందుకు కావలసిన క్రీడా సామాగ్రి, ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయడం జరిగింది. జిల్లా రెజ్లింగ్అసోసియేషన్ సభ్యుడు శ్రీ ఇంక్లైన్ కాంగ్రెస్ కార్యకర్త గాంధీ కూడా తన వంతు ఆర్థిక సహాయాన్ని గీత హర్షిణి కి అందించారు ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ గీత హర్షిణి రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటినట్టుగా చండీఘర్ లోజరగబోయే జాతీయ రెజ్లింగ్ పోటీలలో తన సత్తా చాటి బంగారు పతకాన్ని గెలుపొంది జిల్లా ఖ్యాతిని చాటడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావాలని ఆయన సూచించారు. రెజ్లింగ్ లో ప్రతిభ కనపరిచే క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలలో రాణించి ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని నాగా సీతారాములు సూచించారు. రెజ్లింగ్ సీనియర్ క్రీడాకారిని పి నిహారిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పి కాశీహుస్సేన్, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్. జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంద్రాల శ్రీధర్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి. కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రవి,కాంగ్రెస్ నాయకులు దొమ్మేటి.రవికాంత్ మరియు పలువు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో కాళ్ళు కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయం:ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 20, ( నగరం నిజం ప్రతినిధి ):తిరుమలాయపాలెం మండలం,సుబ్లేడు గ్రామానికి చెందిన కూరపాటి.వెంకటరత్నం మిషన్ భగీరథ సంస్థలో కూలి పనులకు వెళ్లి విద్యుత్ షాక్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తన రెండు కాళ్ళు పూర్తిగా కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరత్నం ఇంటికి వెళ్ళి తన దీన పరిస్థితి గురించి తెలుసుకొని 25 కేజీల బియ్యం, రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పరీక్ష ఫీజు కట్టడానికి డబ్బులు లేకా డిగ్రీ చదువుతున్న వెంకటరత్నం కుమారుడి చదువు ఆగిపోయింది అని తెలియజెయ్యడంతో వారి కుమారుడు చదువుకోవడానికి చేయూత అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు.అలాగే వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు సుబ్లేడు మాజీ సర్పంచ్ భూక్యా వీరన్న,యలమంద,గంధసిర నర్సయ్య,నవీన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## National Anti-Terrorism Day



# పదవులు ఆశించే వారు దరఖాస్తు చేసుకోవాలి

- టీపీపీసీ అబ్జర్వర్లు రాంశెట్టి నరేందర్, వినోద్ కుమార్ రెడ్డి...




నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 20:పదవులు ఆశించే కాంగ్రెస్ నాయకులు దరఖాస్తు చేసుకోవాలని అబ్జర్వర్లు రాంశెట్టి నరేందర్, వినోద్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గ స్థాయి సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ.. నెల రోజులలో పార్టీ పదవులు కట్టబెట్టనున్నట్లు.. వారి స్థాయికి తగినవిదంగా పదవులు వరించనున్నట్లు తెలిపారు. అసలైన కాంగ్రెస్ నేతలకి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు.

# దేవరకద్ర పెద్ద చెరువు నుండి ఆగని అక్రమ ఒండ్రు మట్టి తరలింపు

- మరోసారి 3 జేసీబీ లు,20ట్రాక్టర్ లతో ఒండ్రు మట్టిని ఇటుక బట్టిలకు తరలింపు
- సోమవారం రాత్రి అక్రమంగా ఒండ్రు మట్టి తరలింపును అడ్డుకున్న ముదిరాజ్ సంఘం యువకులు
- రెవెన్యూ,పోలీసు ఇతర సంబంధిత అధికారులు స్పందించి,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ముదిరాజ్ సంఘం యువకులు



మే 20,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పెద్ద చెరువు నుండి అక్రమంగా ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు.ఈ సమాచారాన్ని దేవరకద్ర పట్టణ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అయినా కూడా ఒండ్రు మట్టి తరలింపు ఆగడం లేదు.సోమవారం రాత్రి మరోసారి 3 జేసీబీ లు,20 ట్రాక్టర్లతో ఒండ్రు మట్టిని తరలిస్తున్న సందర్భంలో దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ యువజన సంఘం యువకులు ఒండ్రు మట్టి తరలింపును అడ్డుకున్నారు. అదేవిధంగా ఒండ్రు మట్టిని రైతు పొలాలకు కూడా అధిక ధరలకు వేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మట్టి తరలింపు పై పోలీసులు,రెవెన్యూ ఇతర సంబంధిత అధికారులు స్పందించి,చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం యువకులు డిమాండ్ చేశారు.

# అసలైన కాంగ్రెస్ నాయకులకు పదవులు కట్టబెట్టాలి

- తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మల్లోక్డ్ రమేష్ మహారాజ్ స్పష్టీకరణ....!!!




నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 20:అసలైన కాంగ్రెస్ నాయకులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని, రానున్న రోజుల్లో అసలైన కాంగ్రెస్ నేతలకు పదవులు కేటాయించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మల్లోక్డ్ రమేష్ మహారాజ్ పేర్కొన్నారు. తన దృష్టికి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుల నుంచి ఫిర్యాదులు అందాయని.. అసలైన నాయకులకు పదవులు కట్టబెట్టిన్యాయం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా రమేష్ మహారాజ్ ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ పార్టీ అసలైన నాయకులకు సముచిత స్థానం, పదవులు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. పార్టీ నాయకులకు సముచిత న్యాయం దక్కాలన్నారు.

# రెడ్డివాణి కుంటలో అక్రమంగా మట్టి తీస్తున్న హిటాచిని సీజ్ చేసిన సంబంధిత అధికారులు

- స్థానికుల ఫిర్యాదుతో ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారుల ఆపరేషన్





కందుకూరు,మే 20 (నగర నిజం) : దెబ్బడగూడ రెవెన్యూ పరిధి మహమ్మద్ నగర్ రెవెన్యూ పరిధి మధ్యలో ఉన్న రెడ్డి వాణికుంటలో గత రెండు మూడు రోజులుగా అక్రమంగా మట్టి తీస్తున్నారని స్థానికులు కొందరు కందుకూరు తాహాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం సంబంధిత తహసిల్దార్ కు ఫిర్యాదులుఅందజేశారు. కుంట సర్వేనెంబర్ 145 లో 15 ఎకరాలు 33 గుంటల భూమిలో చెరువు కట్టకు అనుకొని ఆరు మీటర్ల దూరంలో మట్టి తవ్వకాలు జరుపుతున్నారని స్థానికులు తాహాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయాన్ని మైనర్ ఇరిగేషన్ శాఖ ఏఈకి సమాచారం అందించగా అధికారి వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన లైన్ ఇన్స్పెక్టర్కు సమాచారం తెలపడంతో వెంటనే వెళ్లి అక్కడ నడుస్తున్న హిటాచి ట్రాక్టర్ లు గుర్తించిన అధికారి వెంటనే ఏఈ హబీబ్ కు పూర్తి సమాచారం తెలియజేయడంతో స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి,స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని ఇరిగేషన్ అధికారి తెలియజేశారు.దీంతో తాహాసిల్దార్ కార్యాలయం నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదగిరి స్థానిక పోలీసులు వెళ్లి అక్కడ ఉన్న వాహనాలను సీజ్ చేయడానికి వెళ్లడంతో అధికారులను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ తో సహా పరారయ్యారని కేవలం ఒక హిటాచి మాత్రమే ఆ కుంటలో ఉండడంతో ఆ వాహనాన్ని సీజ్ చేసి కందుకూరు తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగిందని తెలిసింది.

## అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న యాజమానిపై వాహనాలపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వ్రాతపూర్వకంగా రాసిన ఇరిగేషన్ శాఖ ఏఈ హబీబ్

మమ్మద్ నగర్ పరిధిలోని రెడ్డి వాణికుంటలో అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్న విషయంపై ఇరిగేషన్ శాఖ ఏఈ హబీబ్ను వివరణ అడగగా చెరువు కుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరపడం వాస్తవమేనని వారిపై అందులో నడుస్తున్న వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని కందుకూరు తహసిల్దార్ గోపాల్ కు తాను వ్రాత పుర్వకంగా ఇవ్వడం జరిగిందని,అలాగే కందుకూరు పోలీసులకి సైతం పిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరణ ఇచ్చారు.ఈ చెరువు కుంటను 2024 అక్టోబర్లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు నోటిఫై చేయాలని నివేదికను పంపించడం జరిగిందని ఏఈ పేర్కొన్నారు.ఈ చెరువుకుంటకు త్వరలోనే నోటిఫై అయ్యేందుకు వీలుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.తనిఖీకి వెళ్లిన తమ ఇన్స్పెక్టర్ పట్టా యాజమాన్యాన్ని ఈ కుంటలో మట్టి ఎందుకు తీస్తున్నారని అడగగా తన పట్టా పొలంలో తాను తీసుకుంటానని తెలపడంతో భూమి పట్టా మీది అయినా నోటిఫై చేసేందుకు కలిగిన చెరువుకుంటలో ఎలాంటి తవ్వకాలు జరుపుకోరాదని తాము యాజమానికి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కుంటలో ఎలాంటి అక్రమ తవ్వకాలు జరిపిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ పోలీసులను కోరినట్లు ఆయన పేర్కొన్నారు.వారిపై కేసులు నమోదు చేయాలని కోరినట్లు ఆయన వివరణలో పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన

- ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విధ్యార్థులు మాత్రమే అర్హులు
- అర్హులైన పేద విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం కార్తికేయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్



ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని,విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అందజేయనున్నామని ఇబ్రహీంపట్నం కార్తికేయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నంలో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ స్థాయిలో కార్తికేయ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించామన్నారు. డీఆర్డీఏ స్కీం కింద ఉచిత విద్య, ఉచిత హాస్టల్ సౌకర్యంతో ఇంటర్ విద్యను, ఈఏపీసీఈటీ విద్యను అందజేయనున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 10వ తరగతి పరీక్షలో 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు వెంటనే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 చివరి తేదీ అన్నారు. కార్తికేయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రకాంత్ ను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9959997635, 9346088364 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కేవలం ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ హాస్టళ్లలో, గురుకులాలు, కేజీబీవీ హాస్టళ్లలో చదివిన వారు మాత్రమే అర్హులన్నారు. 2025 సంవత్సరానికి సంబందించిన పదవ తరగతిలో 400 పైన మార్కులు సాధించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఇంటర్లో కేవలం ఎంపీసీ, బైపీసీలో మాత్రమే ప్రవేశం పొందేందుకు అవకాశం ఉందన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ, ఈపీఏఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. కులం ఆదాయం, ఆధార్ కార్డు, 4వ తరగతి నుంచి 10 తరగతి వరకు బోనాఫైడ్, పదోతరగతి సర్టిఫికెట్ జత చేయాలన్నారు. విద్యార్థులు చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం కార్తికేయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ సూచించారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

- విగ్రహదాత: జీడిపల్లి సత్తయ్య - యాదమ్మ






తొగుట మండలం, మే , 20,(నగర నిజం): లింగాపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుడికి ప్రతిష్టకు విగ్రహాలు దాతగా ఇచ్చిన జీడిపల్లి సత్తయ్య యాదమ్మ అనంతరం ,అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు పంచలోహాల పత్రంతో, హెూమం, గావ్, పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయిన జీడిపల్లి సత్తయ్య వారి కుటుంబ సభ్యులు జీడిపల్లి నవీన్, సుష్మ ,ప్రవీణ్, ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఘటం తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వామి, నవనీత, వారితో పాటు పలువురు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం

- ఆయన పనితీరు... పట్టుదలకు ఎన్నో కార్యక్రమాలు నిదర్శనం..
- సిద్దిపేటకు ఎన్నో అవార్డులు వచ్చాయి అంటే హరీష్ రావు అభివృద్ధికి తార్కాణం.
- సిద్దిపేట నాటికీ... నేటికీ ఎంతో అభివృద్ధి చెందింది...
- హరీష్ రావుతో... నాయకులతో కాసేపు ఆత్మీయంగ ముచ్చటించిన చిన్న జీయర్ స్వామి...



సిద్దిపేట జిల్లా,, మే,20,(నగరనిజం): సిద్దిపేట అంటే ఆదర్శం.. సిద్దిపేట అంటే అభివృద్ధి.. సిద్దిపేట అంటే అవార్డు లు అని ఎన్నో అవార్డు లు సాధించిన సిద్దిపేట హరీష్ రావు పనితీరు కు పట్టుదల కు నిదర్శనమని చిన్న జీయర్ స్వామి వారు అన్నారు.. సిద్దిపేట కు విచ్చేసిన చిన్న జీయర్ స్వామి వారు హరీష్ రావు క్యాంపు కార్యాలయం లో వచ్చిన సందర్భంగా తిరిగి వెళ్లేప్పుడు కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. హరీష్ రావు ఉండటం సిద్దిపేట ప్రజల... ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని... అవార్డు లో సిద్దిపేట పేరు లేకుండా లేదు అని ఎన్నో అవార్డు లు వచ్చాయని విన్నానని అంతటి గొప్ప స్థాయి కి సిద్దిపేట నిలిచింది అంటే హరీష్ రావు పనితీరు పట్టుదలకి నిదర్శనమని.. మి లాంటి నాయకులు హరీష్ రావుతో పని చేయడం అదృష్టం గా భావించాలన్నారు.. ఇంకా అభివృద్ధి చేయండి ప్రజల మన్ననలను పొందాలని ఆశీస్సులు ఇచ్చారు.. ఈ సందర్భంగా సిద్దిపేట అభివృద్ధి ని చిన్న జీయర్ స్వామి వారికి హరీష్ రావు వివరించారు..మీరు సిద్దిపేట కు రావడం మా ఇంటికి రావడం మేము ఎంతో పుణ్యం గా భావిస్తున్నామని మి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజల పై మా పై ఉండాలన్నారు

# తెలంగాణా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారి పోతుంది

- ఎఫ్ ఆర్ బి ఎం లిమిట్స్ దాటింది
- కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయని ప్రభుత్వాల పట్ల చర్యలు తీసుకోండి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు వివరించిన బిజెపి రాష్ట్ర ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



న్యూ డిల్లీ మే 20 (నగరనిజం న్యూస్ )బీఫెడరల్ స్ఫూర్తి గురించి పదేపదే మాట్లాడే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు కావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా, పేర్లు మార్చుకుంటూ, పథకాల అమలులో నీరు కారుస్తున్న వైనాన్ని , తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ద్రోహం చేస్తున్న విషయాన్ని కూడా వివరించారు .కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను నార్త్ బ్లాకు కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కలిసి అనేక అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చారు , ఆవాస్ యోజన ,ఫసల్ బీమా యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కుసుమ యోజన, స్థానిక సంస్థలకి, గ్రామపంచాయతీలకి ,పురపాలక సంఘాలకు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన నిధుల వ్యవహారం విషయంలో కూడా ఏమి చేస్తున్నారు అన్న వివరాలను తెలియపరచడం జరిగింది . ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారి పోతుందని ఎఫ్ ఆర్ బి ఎం లిమిట్స్ దాటింది అని కొత్త అప్పు పుట్టే పరిస్థితి లేదని . అప్పుల కోసం వివాదాస్పదంలో ఉన్న ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టి జాతీయ బ్యాంకులపై ఒత్తిడి తీసుకొచ్చి రుణాలను పొందటానికి ప్రయత్నం చేస్తున్నటువంటి అంశాన్ని కూడా వివరించారు ,భూముల అమ్మకం ,బీర్ల అమ్మకం తో ఖజానా నింపాలని చూస్తున్నాడని వారికి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయని ప్రభుత్వాల పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరించే విధంగా చర్యలు గైకొనాలని ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# సమాచార కమిషనర్ లో బీసీలకు న్యాయం చేయండి


- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం



హైదరాబాదు మే 20 (నగరనిజం న్యూస్ ) టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి సమాచార కమిషనర్ లో బీసీలకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. బీసీ ప్రతినిధుల బృందంలో బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, నాయకులు అయిలి వెంకన్న, ఎలికట్టు విజయ్ కుమార్, ఇంద్రం రజక, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ పూజారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించండి

- సీఎం క్యాంప్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన వికలాంగుల నేస్తం ప్రతినిధులు.



జవహర్ నగర్ మే 20 ( నగర నిజం. న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గత నెల 15వ తారీఖున దివ్యాంగుడైన పూజారి జితేందర్ శర్మను జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొందరు నాయకులు కుర్చీ నుంచి కింద పడేసి గాయపరచారని ఈ విషయమై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ దివ్యాంగులు మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాదర్బార్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి ఈ విషయాన్ని తెలుపగా క్షుణ్ణంగా పరిశీలించిన చెన్నారెడ్డి కుషాయిగూడ ఏసీపీకి ఫోన్ చేసి సమస్యను పరిష్కారం పరిష్కరించవలసిందిగా ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి నరసింహా గౌడ్ ,తెలంగాణ వికలాంగుల రాష్ట్ర సమితి.అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి, ఉపాధ్యక్షులు రమేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు విచారణలో కాలయాపన

- రైతుల ఆత్మహత్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి
- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఫైర్.



న్యూఢిల్లీ మే 20 (నగరనిజం న్యూ స్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను పొడిగించి కాలయాపన చేస్తున్నట్టు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియా సమావేశంఈ విచారణకు గడువు పూర్తయినా, దానికి సంబంధించి ఎవరికైనా నిర్దిష్ట బాధ్యత కేటాయించకుండా, విచారణను నీరు కార్చుతున్నట్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే విచారణ గడువు పూర్తయినప్పటికీ, ప్రతి రోజూ కొందరు మాత్రమే విచారణకు హాజరయ్యేలా సమన్లు పంపుతూ, విచారణను నిర్దిష్టంగా కొనసాగించక గడువును మళ్లీ పొడిగిస్తోందని ఆయన విమర్శించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇలాంటివి గతంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల విచారణలో కూడా జరిగాయని, దాన్ని నీరుగార్చడం వలన దోషులను శిక్షించలేని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇప్పుడు అదే పునరావృతమవుతోందని హెచ్చరించారు. కాళేశ్వరం విచారణ విషయంలో కూడా అదే పరిస్థితి దృష్టిలోకి వస్తోందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన కుంటుపడినదిగా, రైతులకు కావలసిన మద్దతు అందకుండా, అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థుల ఫీజు రీఇంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నత విద్య సాధించడంలో సమస్యలు ఎదుర్కొంటున్న విషయాలను కూడా ఆయన తెలిపారు. కేంద్ర పథకాల అమలు బాటలో తెలంగాణ ప్రభుత్వం బలహీనంగా ఉందని, కేంద్ర పీఎం కుసుమ్ పథకం వంటి పథకాల సబ్సిడీలను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాత పథకాల అమలుకు ఆటంకాలు కలిగిస్తూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు నష్టమే చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితుల్లో రాజకీయ పార్టీల మధ్య డీల్స్, అంతర్గత ఒప్పందాలు ప్రజలకు మేలు చేయవని, బిజెపి మాత్రం ప్రజల కోసం నిజాలను బయటపెట్టి ప్రజల శ్రేయస్సు కోసం నిలబడుతుందని ఎన్.వి.ఎస్.ఎస్. పేర్కొన్నారు.ఇప్పటి వరకు భారతీయ జనతా పార్టీలో పెద్ద చేరికలు లేనప్పటికీ, ప్రజల మద్దతుతో తెలంగాణలో మరింత బలోపేతం అవుతుందన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్య విధానంలో, సమయానుగుణంగా జరుగుతుందని పేర్కొన్నారు.

# ఫిజియో థెరియాపి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.



మొయినాబాద్, మే 20 (నగర నిజం):యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజు వికాస్ పేరుతో రుణాలు పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నారని స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చివరి ఎమ్మెల్యే కాల యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల అజిత్ నగర్ వెళ్లే దారిలో నూతనంగా డాక్టర్ అశ్విజ హరిబాబు హిల్స్ హెల్ప్ పిజియోథెరపీ ఆస్పత్రిని ఆమె ఏర్పాటు చేసుకున్నారు ఈ ఆసుపత్రిని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య పాల్గొని ప్రారంభించారు ఫిజియోథెరపీలో నూతనంగా ఏర్పాటు చేసిన వివిధ యంత్రాలు పరికరాలను పరిశీలించి డాక్టర్ తో తెలుసుకున్నారు ఈ సందర్భంగా కా లే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువ వికాసం పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు త్వరలో ఈ పథకం అర్హులైన వారందరికీ ఇచ్చేందుకు అమలు చేస్తారని తెలిపారు నిరుద్యోగ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ఆలోచనలతో స్వయం ఉపాధిని ఎంచుకొని కుటుంబ పోషణతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు డాక్టర్ అశ్విజ ఏర్పాటు చేసుకున్న హిల్స్ వెల్ ఫిజియోథెరపీ ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు ఇలాంటి ఫిజియోథెరపీ చేసినవారికి ఆరోగ్యపరంగా బాగుంటుందన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలలో అనేక ఆరోగ్య సమస్యలు మొదలవుతున్నాయని తెలిపారు సమస్యలను సజావుగా పరిష్కరించుకునేందుకు ఇలాంటి ఫిజియోథెరపీ లాంటివి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ పిఎసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్ చేవెళ్ల యూత్ బ్లాక్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ అజిత్ నగర్ మాజీ సర్పంచ్ బండ్లగూడ సంధ్య శ్రీశైలం మత్స్యకారుల రాష్ట్ర నాయకులు వడ్డే సత్తయ్య పట్నం రామ్ రెడ్డి రామకృష్ణ గౌడ్ పల్లగొల్ల అశోక్ యాదవ్ షాబాద్ టిల్లు మిట్టు యాదగిరి చారి ఆయా గ్రామాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో జీవవైవిధ్యసంపద - డాక్టర్ భారత రవీందర్ సైన్స్ రచయిత పర్యావరణనిపుణుడు

- 22 మే అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా



హైదరాబాద్ మే 20 (నగరనిజం న్యూస్ ) ప్రకృతిలో ఏ జీవి ఒంటరిగా జీవించలేదు . ప్రతి ప్రాణి తన చుట్టూ ఉన్న పరిసరాలపై , ఇతర జీవరాశులపై ఆవాసం ఆహారం ప్రత్యుత్పత్తిల కోసం ఆధారపడుతుంది . ప్రకృతిలో మానవునితో సహా జీవులన్నీఎన్నో భేదాలను కలిగి ఉండి కూడా పరస్పరాధారిత జీవనం గడుపుతాయి . జీవులలో గల భేదాలన్నిటిని కలిపి జీవవైవిధ్యం ( బయో డైవర్సిటి ) అని పిలుస్తారు ఇది భవిష్యత్ తరాలకు ఉమ్మడి ఆస్థి. మానవునికి ఆహారం ఆరోగ్యంలతో పాటు ఆర్థిక సామజిక నైతిక రసాత్మాక విలువలను పెంపోందిస్తుంది.నేడు అభివృద్ధి ఆధునికత సాంకేతికతల పేరుతో మానవుడు మితిమీరిన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిలోని వివిధరకాలైన జీవుల వినాశనానికి పాల్పడుతున్నాడు . భూమిపై విపరీత వాతావరణ మార్పులు , భూతాపం , భూఅతిచల్లదనం , భారి అగ్నిపర్వతాల పేలుడు , గ్రహశకలాలు ఢీకోట్టడం వంటి కారణాల వల్ల ఇప్పటికే భూమిపై సుదీర్ఘ కాలవ్యవధులలో ఐదు మహాజీవ అంతర్ధాన సంఘటనలు జరిగాయి. ఈ సాముహిక జీవవినాశన ప్రక్రియలలో భూమిపై గల జీవులలలో ప్రతిసారి మూడొంతులకు పైగా జీవులు కనుమరుగు అయినాయి . సుమారు 66 మిలియన్ సంవత్సరాల క్రితం జరిగిన ఐదవమహావిలుప్తంలో డైనోసార్లు అంతరించి పోవడం అనేది భూమిపై సమీపకాలంలో జరిగిన సాముహిక జీవవినాశన సంఘటన . ఇప్పుడు మనం హాలోసీన్ అంతర్ధానంగా పిలిచే అరవ మహాజీవ అంతర్ధానప్రక్రియలో జీవిస్తున్నామని జీవవైవిధ్యంపై అద్యయనం చేస్తున్న అమెరికన్ ఆవరణ శాస్త్రవేత్త రాబర్ట్ కోవి తాజాగా పేర్కొన్నాడు . మానవుని మతిమాలిన ప్రకృతి విరుద్ధ చర్యలే దీనికి కారణమని ఆందోళన వ్యక్తం అవుతున్నది . భూమిపై సమస్త జీవుల సంరక్షణ , ప్రజలలో జీవవైవిధ్య అవగాహనా కార్యక్రమాల అమలుకు ప్రతి సంవత్సరం మే 22 న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం ( ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయో డైవర్సిటీ ) నిర్వహించాలనే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం మేరకు ప్రపంచ దేశాలు జీవవైవిధ్య సంరక్షణకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి . గత ఏడాది ప్రణాళికలో భాగం అవ్వండి అనే ప్రధాన ఇతివృత్తంతో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను నిర్వహించినాయి . ఈ సంవత్సరం 2025 మే 22 అంతర్జాతీయజీవవైవిధ్య దినోత్సవం ను పురస్కరించుకొని ' ప్రకృతితో సామరస్యం మరియు స్థిరమైన అభివృద్ధి ' అనే నినాదంతో ప్రపంచదేశాలన్నీ నిర్వహించుకొంటున్నాయి . 2024 అక్టోబర్ లో కొలంబియాలో పాజ్ కాన్ లా నేచురా లేజా ( ప్రకృతితో శాంతి ) అనే నినాదంతో అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు ( కాప్–16 ) జరిగింది . జీవవైవిధ్యం స్థిరమైన భూమినిర్వహణ ఎడారీకరణ అంశాలు ప్రధానఎజెండాగా 2025 లో ఆర్మేనియాలో యూఎన్ఓ అధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య రోడ్ మ్యాప్ సదస్సు ( కాప్–17 ) జరుగనున్నది . వాతావరణ మార్పులు పరజతుల దాడి సహజవనరుల అతిదోపిడి కాలుష్యం పట్టణీకరణ అడవుల నరికివేత అను అంశాలు జీవవైవిధ్య సంక్షోభానికి ప్రధాన చోదకాలుగా పనిచేస్తాయని పర్యావరణవేత్తలు స్పష్టం చేస్తున్నారు . సంక్షోభంలో జీవవైవిధ్యం : భూమిపై సుమారు 54 లక్షల క్రితం జరిగిన కేంబ్రియన్ పేలుడు ద్వారా జీవవైవిధ్యవృద్ధి వేగవంతమైంది . ప్రస్తుతం భూమిపై పై సుమారు 1 కోటి 40 లక్షల జాతులున్నట్లు శాస్త్రవేత్తల అంచనా . వీటిలోఇప్పటివరకు సుమారు 80 లక్షల జాతులు మాత్రమే గుర్తించబడినవి . భూమిపై అసాధారణ వాతావరణ మార్పులు వరదలు తీవ్రమైన తుఫానులు భూతాపం పారిశ్రామికీకరణ మైనింగ్, విచ్చలవిడిగాఅడవుల నరికివేత , కొన్ని ప్రాంతాల్లో అతిచల్లధనం అంటువ్యాధులతో పాటు అధిక జనాభా మరియు అధికసాగుబడి అను అంశాలు జీవవైవిధ్యం దెబ్బతినడానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చును . ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10 వేల జీవజాతులు అంతరించిపోతున్నట్లు ప్రముఖ అమెరికన్ సోషియో బయాలజిస్ట్ డాక్టర్ ఎడ్వర్డ్ ఓ విల్సన్ పేర్కొన్నారు .19వ శతాబ్దంతో పోలిస్తే ఒక్క 20 వ శతాబ్దంలోనే దాదాపు 543 సకశేరుక జాతులు కనుమరుగయినట్లు పరిశోధనా ఫలితాలు వెల్లడిస్తున్నాయి . గత 50 ఏండ్ల కాలం నుండి సకశేరుకాలు సగటున 69% మేరకు తగ్గిపోయాయని ప్రస్తుతం 35 వేల జాతులు అంతరించే దశలో ఉన్నాయని వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ తన తాజా లివింగ్ ప్లానేట్ రిపోర్ట్ లో తెలిపింది . భారతదేశం ప్రపంచ భూభాగంలో 2.4 శాతం మాత్రమే కలిగిఉంది . కానీ జీవవైవిధ్యంలో 8.1 శాతం కలిగిఉంది . కావున మనదేశం ప్రపంచంలోని 12 మెగా జీవవైవిధ్య దేశాలలో ఒకటిగా ఉంది .ఇప్పటివరకు సుమారు18లక్షలజీవజాతులు గుర్తించబడ్డాయని గణాంకాలు చెబుతున్నాయి . ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జీవవైవిధ్య సంపన్నత ఉన్న 35 గ్లోబల్ హాట్ స్పాట్లలో మన దేశంలో పశ్చిమకనుమలు , హిమాలయాలు , ఇండో %–%బర్మన్ ప్రాంతం మరియు నికోబార్ దీవులు అను 4 హాట్ స్పాట్లు ఉన్నాయి . ఆదివాసులైన గిరిజనులు కొండజాతి ప్రజలు ఎక్కువగా ఉన్న మేఘాలయ నాగాలాండ్ , మిజోరాం అరుణాచల్ ప్రదేశ్ లలో జీవవైవిధ్యం ఎక్కువగా పదిలంగా ఉన్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి . జీవవైవిధ్యంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ – 2021 నివేదిక ప్రకారం మనదేశంలో 1 లక్షకు పైగా జంతుజాతులు 55 వేలకు పైగా మొక్కల జాతులు ఉన్నాయి . 70% చేపలు అంతరించే దశలో 57% ఉభయచరాలు కనుమరుయ్యే దశలో 7% పక్షులు అంతరించే దశలో ఉన్నాయని, ప్రతి ఏటా 1500 వృక్ష జాతులు పలు కారణాలతో చనిపోతున్నాయని నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ పేర్కొంది . ఇండియన్ రెడ్ డాటా లిస్ట్ 2021–22 ప్రకారం మనదేశంలో పులి సింహం చిరుత ఒంటికొమ్ము రైనో గబ్బిలం డోడో పక్షి నెమలి రివర్ డాల్ఫిన్ రెడ్ పాండా రాబందు ఏనుగు పిచ్చుక రాక్ క్యాట్ ఎగిరేఉడుత సాలీడు ఎలుగుబంటి అడవికోతి గబ్బిలాలు తదితర జంతువులు మరియు వేప సైకస్ క్లేవియర్ , ఆర్కిడ్ చెట్లు తదితర జీవులు సమీప భవిష్యత్తులో అంతరించే దశలో ఉన్నాయి . జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రాజెక్ట్ టైగర్ , చిరుత పునరావాసం , ప్రాజెక్ట్ ఎలిఫెంట్ ప్రాజెక్ట్ లయన్ బిగ్ క్యాట్ అలయెన్స్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ మరియు మిష్టి వంటి ఎన్నో పతకాలను చట్టాలను అమలు చేస్తూ మనదేశం ప్రపంచదేశాల్లో ముందున్నది . జీవసంరక్షణలో భవిష్యత్ దృక్పథం : జీవవైవిధ్య పరిరక్షణ కోసం రియోడిజనిరో సదస్సు–1992 మొదలు కున్మింగ్–మాంట్రియల్ సదస్సు–2022 వరకు నిర్దేశించుకున్న 23 కార్యాచరణ లక్ష్యాలలో ఏవి కూడా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలోనెరవేరలేదు. 2030 నాటికి భూభాగం సాధారణజలాలు తీరప్రాంతాలు సముద్రాలలో కనీసం 30 శాతాన్ని పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకు కాప్–15 సదస్సులో ఆమోదించిన ' 30 బై 30 ప్రణాళిక ' ను ఖచ్చితంగా అమలుపరచాలి . 2050 నాటికి పూర్తి లక్ష్యాలను సాధించాలి . 2024 లో జరిగిన అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు ( కాప్–16 )లో గత ఫ్రేమ్ వర్క్ లోని లక్ష్యాల సాధనకు నడుంకట్టాలి . అత్యధిక కర్బన ఉద్గారిత ధనిక దేశాలు పేదదేశాలకిచ్చే 200 బిలియన్ల యూఎస్ డాలర్ల ఆర్థిక సహాయం సముద్రంలో చుక్క అని అభివృద్ధి చెందుచున్న దేశాలు పెదవి విరుస్తున్నాయి . కావున ఆర్థిక సాయాన్ని భారీగా పెంచాలి . బయో డైవర్సిటి ఇన్ఫర్మేషన్ ఫెసిలిటి ద్వార ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీవవైవిధ్య డేటాను సమగ్రపరచడానికి మరియు విశ్లేషించడానికి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీని వినియోగించాలి . అంతరించే జాతులను సంరక్షించడానికి రక్షిత ప్రాంతాలలో ఏఐ–ఆధారిత నిఘావ్యవస్థలను ఏర్పాటుచేయాలి .వ్యాస రచయిత : డాక్ట భారత రవందర్ ( 9912536316 )నూతనంగా కూకట్పల్లి ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన ఈ.రవి కిరణ్ రెడ్డి

# 1993-1994 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నందిగామలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



షాద్నగర్ ప్రతినిధి మే 20 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యను అభ్యసించిన 1993–1994 సంవత్సర విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి గుర్రం రవీందర్ రెడ్డి ప్రహ్లాద రావు తో పాటు పూర్వ విద్యార్థులు వారిని కలుసుకొని సన్మానించారు. ఆనందమానందమాయే మది ఆశలనందమాయే అంటూ పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. తమ ఉన్నతికి గురువులు కారణమని వారికి పాద పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మష్పందర్ అలియాస్ చందు రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని పూర్వ విద్యార్థులతో ఆటపాటలతో అలరించారు..


# అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల మలకయ్య



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 20:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని యాలాల మండల కేంద్రంలో తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు యాలాల మండలానికి 50 లక్షల నిధులతో అంబేద్కర్ భవనం మంజూరు అయింది. కాని ఇప్పటివరకు శిలాఫలకానికే పరిమితమైంది. తక్షణమే అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి ఖచ్చితంగా అంబేద్కర్ భవన నిర్మాణం అతి త్వరలో చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవనూరు ప్రవీణ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ స్థలం మంజూరుకు కృషి



ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : మంచాల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘానికి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం నాయి బ్రాహ్మణులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన నాయి బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కులాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నాయి బ్రాహ్మణులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఏడ్మా నరేందర్ రెడ్డి, కావాలి శ్రీనివాస్, నాయి బ్రాహ్మణులు, తదితరులున్నారు.

# తాండూర్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం...

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు...
- పిసిసి పరిశీలకులువినోద్ కుమార్ రెడ్డి, రాంశెట్టి నరేందర్‌లి
- సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి,
- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలి





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 20 :::: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామ్మో హన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ.. రెండు నిమిషాలు మౌనం పాటించారు..ఈ కార్యక్రమానికి పరిశీలకులు వినోద్ కుమార్ రెడ్డి, రాంశెట్టి నరేందర్ హాజరైనారు. ఈ సందర్భాన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటే కుటుంబం లాంటిది. కొత్త, పాత తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ జెండా కింద పని చేయాలన్నారు. పార్టీని విమర్శిస్తూ, దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు..దేశానికే స్వాతంత్ర్యం అందించిన కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నందుకు గర్వపడాలని తెలిపారు. కొత్తగా పార్టీ పదవులు ఆశించేవారు, దరఖాస్తు సిద్ధం చేసుకొని ఇంచార్జీలకు ఇవ్వాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు రోడ్లను బాగుచేస్తామని వివరించారు. ఆరునూరైనా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. ప్రభుత్వం చేసిన మంచి పనిని కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, తాండూరులో గతంలో శిలాపలకాలు వేశారు తప్ప, అభివృద్ధి ఎక్కడ చేయలేదని విమర్శించారు. అదేవిదంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తరచూ ఇటు వంటి సమావేశాలు నిర్వహించాలన్నారు. అంకిత భావంతో ప్రజలకు సేవ చేయాలని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. గత బీఆర్ఎస్‌పాలనలో ఎంత మందికి దళిత బంధు ఇచ్చారని, బిసి బందు, రైతు రుణమాఫీ ఎక్కడా, కనీసం వడ్డీ కూడా మాఫీ కాలేదని విమర్శించారు. సిఎం నేత్రుత్వంలో.. మనోహర్ రెడ్డి నాయకత్వంలోస్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ,.జడ్పిటీసీ తదితర స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో..తాండర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనుల విశృతంగా కొనసాగుతున్నాయని, తాండూర్-వికారాబాద్,లక్మినారాయణపూర్- మైల్వార్, నీళ్లపల్లి రోడ్డు పనులు జరుగుతున్నాయని.. అదేవిదంగా చిలకవాగు పనులు జోరుగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రజా పాలన సంక్షేమ పథకాలు తీసుకువెళ్లి నాయకులు ముందుకు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు ఎం రమేష్ మహారాజ్ , టిపిసిసి కార్యదర్శి దారాసింగ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్లాలా, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, పి బస్వరాజ్, వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు అయ్యాగాళ్ళ బీమయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, ది బ్లాక్ అధ్యక్షుడు అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంతోషి రాజు, సుమిత్ర రాథోడ్, మాజీ కౌన్సిలర్లు నీరజ, ప్రభాకర్ గౌడ్, లింగదల్లి రవికుమార్, చైర్మన్, వైస్ చైర్మన్ అంజయ్య, నారాయణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

- మే 30న రథోత్సవ కార్యక్రమం
- దేవాలయ ఈవో శేఖర్ గౌడ్






నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 20 ::వికారాబాద్ జిల్లా తాండూరు మండలం శ్రీ కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ఈనెల 11న ప్రారంభ మైనాయని, జాతర బ్రహ్మోత్సవాలకు జిల్లాతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారని దేవాలయ ఈవో శేఖర్ గౌడ్ తెలిపారు. జూన్ 12వ తేదీ వరకు ఈజాతర ఉత్సవాలు కొనసాగుతాయని వివరించారు. ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాల్లోభక్తులు అధికంగా తరలివస్తారని చెప్పారు. ముఖ్యంగా మే 30న రదోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి జాతర ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

# నూతనంగా కూకట్పల్లి ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన ఈ.రవి కిరణ్ రెడ్డి

- మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య.




కూకట్పల్లి, మే,20:(నగర నిజం ప్రతినిధి) : కూకట్పల్లి ఏసీపీగా మంగళవారం నాడు ఈ.రవి కిరణ్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టారు.కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, కూకట్పల్లి జోన్ లోని ప్రజలందరు ఏలాంటి సమస్యలు,ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి: ఎంపీ ఈటల రాజేందర్
- ర్యాలీలో భాగంగా మాజీ సైనికులకు శాలువాలతో సన్మానం








మేడ్చల్ మే 20 (నగర నిజం)భారతదేశ ప్రజల రక్షణ కోసం కునుకు తీయకుండా, మన కోసం కష్టపడుతున్న వీర జవానులకు సెల్యూట్ చేద్దామని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లి శైలజ హరినాథ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ కు సంఘీభావంగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి వివేకనంద విగ్రహం వరకు భారీగా తరలివచ్చిన ప్రజలు బిజెపి శ్రేణులు, మాజీ సైనికులతో నిర్వహించిన ‘తిరంగా ర్యాలీ’ లో తను పాల్గొని ప్రసంగించారు. కాశ్మీర్ పెహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద సంఘటన తలుచుకుంటే రక్తం ఉడుకుతుందని అతను ఆవేశంగా అన్నారు.మన అక్కా, చెల్లెళ్ళు, అమ్మల నుదుటి బొట్టును తుడిచి వేసిన ఉగ్రవాదులను ఎప్పుడెప్పుడు మట్టు పెట్టాలనే ప్రధాని నరేంద్ర మోడీ పట్టుదలతో తెల్లారేసరికల్లా ఉగ్రవాద స్థావరాలను తుడిచి పెట్టిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మనందరం సెల్యూట్ చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ఉద్రేకంతో సెల్యూట్ చేశారు. మన దేశ రక్షణకి సైనికులు నిద్రాహారాలు లేకుండా పనిచేసిన సైనికులందరికీ మనమంతా సలాం చేయాలని అతను పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ తో చర్చలు లేవని, ఆక్రమిత కాశ్మీర్ పైనే చర్చలు ఉంటాయని, భారతదేశంలో ఉగ్రవాదుల అంతుచూసే వరకు ఊరుకోబోమని, మన దేశం వైపు చూస్తే ఎవ్వరికైనా పాకిస్థాన్ కు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం సుఖశాంతులతో విరాజిల్లుతుందని ఎంపీ ఈటల రాజేందర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోల్ల విక్రమ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,నాగారం మాజీ మున్సిపల్ చైర్మెన్ చంద్రా రెడ్డి,తిరంగా ర్యాలీ కన్వీనర్ సామల పవన్ రెడ్డి,కో కన్వీనర్ సంపత్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు హంస కృష్ణ గౌడ్,దొడ్ల మల్లికార్జున్,అమరం సరస్వతి,నాయకులు లక్ష్మా రెడ్డి,మోహన్ రెడ్డి,గౌరారం జగన్ గౌడ్, కొండం ఆంజనేయులు,నరేందర్ రెడ్డి,రామన్న గారి శ్రీనివాస్ గౌడ్,లవంగ శ్రీకాంత్,జకట ప్రేమ్ దాస్,హేమలత రెడ్డి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# వనస్థలిపురంలో మే 22 నాడు కటాక్ష సిల్క్స్ గ్రాండ్ ప్రారంభం







వనస్థలిపురం / నగరనిజం: వనస్థలిపురం పన్నామ గోడౌన్ సమీపంలోని గణేష్ టెంపుల్ రోడ్డులో ప్రశాంత్ నగర్ రోడ్డుపై కటాక్ష సిల్క్స్ షోరూం మే 22న ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రముఖ టీవీ యాంకర్ కనకాల సుమ ముఖ్య అతిథిగా హాజరై షోరూంను ప్రారంభించనున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానిక కాలనీ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. నిర్వాహకుడు నరసింహ మాట్లాడుతూ, “పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, డిజైన్ చీరలు వంటి ఎన్నో రకాల నూతన కలెక్షన్లు వినియోగదారుల కోసం అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయానికి ఆధునికతను మేళవించిన మా ప్రత్యేక శైలి ప్రతి మహిళకు ఆకర్షణగా మారుతుంది,” అన్నారు.ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రూ.5000 కొనుగోలుపై రూ.1500 విలువైన చీరను ఉచితంగా అందించడంతోపాటు, కొన్ని ప్రత్యేక పట్టు చీరలు కేవలం రూ.1000కి మాత్రమే లభించనున్నాయి నిర్వాహకులు తెలిపారు.





# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలి

- జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి : సిఐ టియు







కొల్లాపూర్ మే 20 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) వనపర్తి జిల్లా పాన్గల్ మండల కేంద్రంలో సి ఐ టి యూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో నిరసన కార్యక్రమాన్ని నాయకులు ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ మండల కన్వీనర్ సూర్యవంశం రాము మాట్లాడుతూ...ఎనిమిది గంటల పనిదినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకాన్నికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, ఐకెపి వివో ఎల్, ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వారి యొక్క అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు నేటికీ ఫుట్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులకు ఒకటే ఫుట్ బోర్డు ఉందని హమాలీ, ఆటో డ్రైవర్, నేటికి ఫుట్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. వ్యవసాయ కార్మిక కూలీలకి కేరళ రాష్ట్రంలో రోజువారి కూలీ 800 రూపాయలు ఇస్తున్న దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయడంలో విఫలమైనాయి. వ్యవసాయ కూలీలకి కనీస వేతనాలు అమలు చేయాలని ఉపాధి కూలీలకి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యూనియన్ నాయకురాలు మహేశ్వరి. విజయమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుగ్రీవుడు నాగన్న, తిరుపతయ్య ,బాలస్వామి, లాలయ్య, వెంకటయ్య శివ, చంద్రశేఖర్, చందు హరిజనయ్య, కురుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఏజిఆర్ సీ ఫుడ్స్ అండ్ లైవ్ ఫిష్ సెంటర్‌లో అన్ని రకాల లైవ్ ఫిష్ అండ్ సీ ఫుడ్ లభ్యం





హయత్‌నగర్ మే 20 ( నగరనిజం ) : కుంట్లూరు నుండి హయత్ నగర్ వెళ్లే దారిలో కోలన్ శివారెడ్డి నగర్ లో ప్రొపరైటర్లు గిరి గౌడ్, అప్పలరాజు, రుద్ర నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏజిఆర్ సి ఫుడ్స్ అండ్ లైవ్ ఫిష్ సెంటర్లో హెూల్ సేల్ అండ్ రిటైల్ లో లైవ్ ఫిష్, సీ ఫుడ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గిరి గౌడ్ మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన సీ ఫుడ్స్, లభిస్తాయని లైవ్ ఫిష్ ఎంతో క్వాలిటీతో అమ్మబడతాయని అన్నారు. ముఖ్యంగా మావద్ద లైవ్ ఫిష్ లో బొచ్చ, రవ్వ, కొర్రమీనా, సీ ఫుడ్ లో అయితే వంజరం, పాంప్లెట్, కుయింగా, బొమ్మిడాయి, కట్టి పరిగెలు, సొర చేపలు, లైవ్ పీతలు, రొయ్యలు అన్ని రకాలైన సీ ఫుడ్స్ ఫ్రెష్ గా అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఇవన్నీ కూడా ఆంధ్ర గోదావరి నుండి వస్తాయని అన్నారు. అలాగే ఎవరైనా లైవ్ ఫిష్ సీ ఫుడ్ వ్యాపారులు ఆర్డర్ చేస్తే మేమే సప్లై చేస్తామని అన్నారు. తక్కువ ధరకే అందజేస్తామని అన్నారు. మొత్తం మావి నాలుగు బ్రాంచ్ లు ఉన్నాయని ఆంధ్రాలో 3 హైదరాబాదులో ఒకటి ఉందని ఇంకా రానున్న రోజుల్లో మరిన్ని బ్రాంచులు నెలకొల్పుతామని అన్నారు. అయితే ఎవరైనా ఈ వ్యాపారం ప్రారంభించాలనుకుంటే మేము ఈ వ్యాపారం ఎలా చేయాలి, మెయింటినెన్స్ ఎలా చేయాలి మెటీరియల్, వర్కర్లను అందించి వ్యాపారం ఎలా అభివృద్ధి చేయాలో అవగాహన కల్పిస్తామని అన్నారు. ఎవరైనా కష్టమర్లు చేపలు కావాలనుకుంటే ఇక్కడికి వచ్చి తీసుకోవచ్చని మేమే కోసి అందజేస్తామని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు మా లైవ్ ఫిష్, సి ఫుడ్స్ రుచి చూడాలని కోరారు. **మరిన్ని వివరాల కొరకు 9032453393, 9032418965, నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.**

# ఈనెల 23వ తేదీన వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ బస్టాప్ వద్ద అమ్మ చేతి కమ్మని ముద్ద ప్రారంభోత్సవం



వనస్థలిపురం,మే 20, (నగరనిజం) : వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని బస్టాప్ వద్ద ప్రొప్రైటర్ గంగుల రాజు నేతృత్వంలో ఏర్పాటు చేస్తున్న అమ్మ చేతి కమ్మని ముద్ద హెూటల్ ను ఈనెల 23వ తేదీన ఘనంగా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు హాజరై ప్రారంభోత్సవం చేయబోతున్నారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గంగుల రాజు మాట్లాడుతూ మా వద్ద వెజ్ అండ్ నాన్ వెజ్ ఐటమ్స్ మిల్లెట్స్ టిఫిన్స్, మిల్లెట్స్ చద్దన్నం ఎంతో సుచి శుభ్రతతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ముఖ్యంగా మా ప్రత్యేకత రాగిసంకటి నాటుకోడి అని తెలిపారు. మా వంటకాలను భుజిస్తే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు. అన్ని రోగాలకు ఉపయోగపడతాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ముందుకు నడిపించాల్సిందిగా కోరారు. **మరిన్ని వివరాల కొరకు 9121469614, 9441424698 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.**




# పెళ్ళి రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శీను





కొల్లాపూర్ మే 20 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం ) సింగోటం గ్రామానికి చెందిన అదిరాల చంద్రకళ అదిరాల యాదన్న గౌడ్ ఆహ్వానం మేరకు నేడు కొల్లాపూర్ లోని ఎస్ ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు అదిరాల అన్వేష్ గౌడ్ అర్చన గౌడ్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్. ఈ కార్యక్రమంలో పొట్టినేని గోపాలకృష్ణనాయుడు,లాలయ్య నాయుడు మాజీ సర్పంచ్ సింగోటం,వెంకటస్వామి మాజీ సర్పంచ్ సింగోటం, తాళ్ళ కృష్ణ, చందన్ గౌడ్,బెమినీ కురుమయ్య, జగదీష్ గౌడ్, గూడెం రాముడు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రతి తాండాకు బిటి రోడ్డు చేపడుతాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ జిల్లా:నగరనిజం మే 21:మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రతి తాండా కు బిటి రోడ్డు వేయిస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని లాల్యానాయక్ తాండా లో 2.10 కోట్ల రూపాయల తో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందాలన్నా రవాణా సౌకర్యాలు మెరుగైతేనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో యేండ్ల ఆకాంక్ష నేడు ప్రజా ప్రభుత్వం లో సాకారం కాబోతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నాయకులు తులసి రాం నాయక్, రాజు గౌడ్, ప్రతాప్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలి
- బి శివ వర్మ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లాపూర్



కొల్లాపూర్ మే 20 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) : కొల్లాపూర్ పట్టణంలో కేంద్రంలో నిరసన చేపట్టిన సిపిఎం. ఈ సందర్భంగా సీపీమ్ నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి ఎండి సలీం అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ మాట్లాడుతూ.. అమెరికా దేశంలో చికాకో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం తమ ప్రాణాలను పన్నంగా పెట్టి ఎందరో కార్మికుల బలిదానా ఫలితంగా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ ను తీసుకొ రావడం కార్మికుల హక్కులను కాలరాయడమే తప్ప మరొకటిది కాదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకొస్తూ వ్యవసాయాన్ని కార్పోరేట్ దారుల చేతుల్లో పెట్టడమే మోడీ చేస్తున్న పని అని వారు అన్నారు. ప్రస్తుతం దేశంలో పాకిస్తాన్ భారత్ పల్గామ దాడిలో జరిగిన సంఘటన అనంతరం క్లిష్ట పరిస్థితులరీత్యా అనివార్యంగా మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను జూలై 9వ తారీఖున నిర్వహించాలని కార్మిక సంఘాలు పిలిపిచ్చాయని ఆరోజు కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలయ్య, నరసింహ, సత్తిరెడ్డి, రామకృష్ణ, శివశంకర్, రాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

# టీచర్లకు పది రోజుల శిక్షణ ప్రారంభం



కొల్లాపూర్ మే 20 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ మండల విద్యాశాఖ పానగలుపాన్గల్ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు పాన్గల్ బాలుర ఉన్నత పాఠశాల యందు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఐదు రోజులపాటు కొనసాగుతుందనిఉపాధ్యాయులో వృత్తి సంబంధ కెపాసిటీ బిల్డింగ్ లేదా సామర్థ్యాల పెంపుదల పై ఈ శిక్షణ శిబిరం కొనసాగుతున్నదని ఈ ఉదయం మొదటి సెషన్లో ఉపాధ్యాయులు ఆన్లైన్ ద్వారా తమ పేరు వివరాలను రిజిస్ట్రేషన్ చేస్తూ ఆన్లైన్లోనే ప్రీ టెస్ట్ లో పాల్గొనడం జరిగిందని ఎం ఈ ఓ తెలిపారు.అనంతరం బి శ్రీనివాసులు మండల విద్యాధికారి ప్రారంభ ఉపన్యాసంతో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తరగతి గదిలో జరిగే ప్రతి బోధన కూడా అభ్యసనానికి దారి తీయాలని, విద్యార్థుల్లో తరగతి వారీగా అనుకున్న అభ్యసన సామర్థ్యాలు సాధించాలని, అభ్యసనం జరగని బోధన వృధా అని చెప్పడం జరిగింది. ప్రస్తుతము రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ అనగా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి యొక్క ప్రధాన ఉద్దేశ్యము తెలుగు మరియు ఇంగ్లీషులో రాయడం చదవటం చక్కగా రావాలని, అలాగే గణితంలో నాలుగు మౌలిక సామర్థ్యాలు విద్యార్థులు సాధించాలని, తరగతి గదిలో ఉపాధ్యాయులు చేసే ప్రతి బోధన ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉండాలని, తదనుగుణంగా బోధన వ్యూహాలు రూపొందించుకోవాలని చెప్పడం జరిగిందని మండల విద్యాధికారి పానగల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎనిమిది మంది మండల రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. వారిలో నరసింహారావు, బస్తీరం, రామదాస్, షేక్ అస్మనాజ్, రవి, కృష్ణ, బాలరాజ్, వెంకటేష్ లు ఎంఆర్పిలుగా వ్యవహరించారు.

# మాల్ లో ' రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు '



ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాప్ జానయ్య, విశ్వవిద్యాలయం డైరెక్టర్ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు రామకృష్ణబాబు, వనం సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు వానాకాలం పంట సాగుకు సమయాత్తం కావాలన్నారు. ప్రతి ఒక్క రైతు తమ పొలంలో ఫామ్ పాండ్ తయారుచేసుకొని నీటి సంరక్షణ చేయాలని కోరారు. యూరియా వాడకం తగ్గించడం వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. పంట మార్పిడి చేయడం వల్ల చీడపీడలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవినాథ్, ఏడీఏ సుజాత, ఏఈఓ వసంత, నల్లవెల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్ సీఎస్ కే కాలనీ ప్రెసిడెంట్ బంటారం మహేష్ గౌడ్ సన్మానించిన నర్సప్పగూడ గ్రామస్తులు



**షాద్నగర్ ప్రతినిధి మే 20 నగర నిజం నందిగామ మండల పరిధిలోని నర్సప్ప గూడ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగలి కుమార్ బంటారం కృష్ణయ్య గౌడ్, ఆధ్వర్యంలో నూతనంగా షాద్నగర్ పరిధిలోని సీఎస్ కే కాలనీ ప్రెసిడెంట్ బంటారం మహేష్ గౌడ్ పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించిన నరసప్పగూడ గ్రామస్తులు జంగిల్ కుమార్, బంటారం కృష్ణయ్య గౌడ్, బంటారం రాముల గౌడ్, కే యాదయ్య గౌడ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.**

# భారతీయులను ఏకం చేసిన ఆపరేషన్ సిందూర్

## - చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి-

- **శంషాబాద్ లో ఘనంగా తిరంగా ర్యాలీ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం,బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రేమ్ రాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**
- **తిరంగా ర్యాలీ లో వందలాదిగా పాల్గొన్న శంషాబాద్ వాసులు**







రాజేంద్రనగర్, మే 20(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ ఉగ్రవాదుల ఘాతుకం నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ దేశవాసులు అనేకం చేసిందని చేవెళ్ల ఎంపీ,బీజేపీ సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ లో ప్రాణాలు కోల్పోయిన త్రివిధ దళాలకు యావత్ భారతదేశం అండగా నిలుస్తుందని చెప్పారు. కాశ్మీర్ పహల్ గావ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల మారణ కాండకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా త్రివిధ దళాలకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో త్రివిధ దళాలకు సంఘీభావంగా మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీలకు అతీతంగా భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి మొదలైన తిరంగా ర్యాలీ ఆర్.జీ.ఐ.ఏ పోలీస్ స్టేషన్, సిద్ధాంతి హనుమాన్ చౌరస్తా మీదుగా కొనసాగింది. ఈ తిరంగా ర్యాలీలో చేవెళ్ల ఎంపీ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్,మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై... జై జవాన్... జై కిసాన్ నినాదాలతో నేతలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి.... కాశ్మీర్ లో ఉగ్రవాదుల దారుణ మారణకాండకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు కోల్పోయిన త్రివిధ దళాలకు విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. దేశం కోసం సైనికులు ప్రాణాలను త్యాగం చేయడం చారిత్రక ఘట్టమన్నారు. ఆపరేషన్ సింధూర్ తో యావత్ భారతదేశం త్రివిధ దళాలకు అండగా నిలిచిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉగ్రవాదులు మతం రంగు పులుముకొని పహల్ గావ్ లో అమాయక టూరిస్టులపై తమ ప్రతాపాన్ని చూపారని మండిపడ్డారు.భారతదేశంలో కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా దేశం కోసం ప్రాణాలు అర్పించే వీర సైనికులు ఉన్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు అర్పించిన అమర జవానుల త్యాగాలు వృధా కావన్నారు.

**• హైదరాబాద్ లో ఉగ్రవాదుల ఘాతుకాన్ని నిర్వీర్యం చేసిన పోలీసులు -కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హైదరాబాదులో లక్ష్యంగా చేసుకొని బాంబు పేలుళ్లకు స్కెచ్ వేస్తే పోలీసులు నిర్వీర్యం చేశారని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ప్రశంసించారు. కులాలు మతాల పేరుతో హైదరాబాదులో బాంబులు పేల్చి చిచ్చు రేపాలని తీవ్రవాదులు ప్రయత్నిస్తే పోలీసులు వారి ప్రయత్నాలను భగ్నం చేశారని విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. భారతీయులంతా ఏకంగా ఉన్నంతకాలం ఉగ్రవాదుల ఆటలు సాగవని విశ్వేశ్వర్ రెడ్డి తేల్చి చెప్పారు.

**• గట్టి భద్రతా చర్యలు**

శంషాబాద్ లో స్థానిక నాయకులు తలపెట్టిన భారీ తిరంగా ర్యాలీ నేపథ్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు దారి పొడవునా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.



# శంషాబాద్ పరిధిలో వేర్వేరు చోట్ల రెండు మృతదేహాలు స్వాధీనం

- **హిమాయత్ సాగర్ తో పాటు ఈకో పార్క్ వద్ద ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులు**








రాజేంద్రనగర్, మే 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ పరిధిలో మంగళవారం నాడు వేరువేరు చోట్ల రెండు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది. సీఐ బాలరాజు కథనం ప్రకారం.... శంషాబాద్ ఆర్ జి ఐ ఏ.పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన బోడసు రాజు (29) అనే వ్యక్తి సోమవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు శంషాబాద్ ఆర్.జీ.ఐ.ఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం నాడు శంషాబాద్ సమీపంలోని ఎకో పార్క్ వద్ద రాజు శవమై తేలాడు. అయితే కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. మరోవైపు రాజు అతిగా మద్యం సేవించడం వల్లనే మృతి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

# చౌడమ్మ చెరువు వద్ద వ్యక్తి ఆత్మహత్య

మరోవైపు శంషాబాద్ సమీపంలోని వైఎస్ సాగర్ చౌడమ్మ చెరువు వద్ద గుర్తుతెలియని ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డట్లు సిఐ బాలరాజు అల్లరించారు. చౌడమ్మ చెరువు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు... మృతుడు హైదరాబాదులోని నాగోల్ ప్రాంతానికి చెందిన నేరెళ్ల వెంకట రామరాజు కుమార్ (40) గా గుర్తించినట్లు సిఐ బాలరాజు వెల్లడించారు. ప్రమాద స్థలంలో ఓ పురుగుల మందు డబ్బా పడి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వేరువేరుగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాలరాజు వెల్లడించారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం మానుకోవాలి

- **ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయాలి**
- **యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య**




ఇబ్రహీంపట్నం, మే 20 ( నగరనిజం ) : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని యాచారం మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుకూరి రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర ఆదాయం కోసం పెంచిన మద్యం ధరలు వెంటనే తగ్గించాలని కోరారు. గ్రామాలలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. గత ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని విమర్శించారు. పెంచిన మద్యం ధరలను తక్షణమే తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి.. అందాల పోటీలు నిర్వహించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్**

**టి. డబ్ల్యూ. జె. ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 21 జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాత్రమేనని టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో మంగళవారం సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి టి డబ్ల్యూ .జే.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి విజయ్కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య కల్పించాలని, అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్లకు పైగా జర్నలిజంపై ఆసక్తితో పనిచేస్తున్న జర్నలిస్టులకు కొందరికి నేటికీ ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. జర్నలిస్టులు ఎప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వాలని, వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన అక్రిడేషన్ కార్డులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల కోసం టి డబ్ల్యూ జేఎఫ్ ఎల్లప్పుడూ పోరాడుతుంద న్నారు. టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ సభ్యులందరికీ ఎల్లవేళలా అన్ని రకాలుగా యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. మే 29వ తేదీన వనపర్తి జిల్లా మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఉన్న జర్నలిస్టులు ఈ సన్నాహక సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. త్వరలోనే వనపర్తి జిల్లాకు సంబంధించిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణారెడ్డి, శేఖర్, రాములు, బాబు, విష్ణువర్ధన్ సాగర్, బాల ముకుంద, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గండిగూడ కేంద్రంగా హుక్కా సెంటర్

**ఎం.ఆర్. జి ఫామ్హౌస్ ముసుగులో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు**

**గుట్టు రట్టు చేసిన శంషాబాద్ పోలీసులు**

**హుక్కా సేవిస్తున్న 12 మంది యువకుల అరెస్ట్, కేసు నమోదు**

**ఫామ్ హౌస్ లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తే చర్యలు తప్పవన్న సీఐ నరేందర్ రెడ్డి**






రాజేంద్రనగర్, మే 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శివారు ప్రాంతాలు అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఫామ్హౌస్ ల ముసుగులో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నారు.శంషాబాద్ మండలం లోని గండిగూడ కేంద్రంగా సాగుతున్న హుక్కా సెంటర్ గుట్టును రట్టు చేశారు శంషాబాద్ రూరల్ పోలీసులు. రాత్రివేళ ఫామ్ హౌస్ లో విందులు చేసుకుంటూ హుక్కా సేవిస్తున్న 12 మంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో కలకలం రేపింది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని గండిగూడ ఎంఆర్ జి ఫామ్హౌస్ లో డీజే హోరు మధ్యన హైదరాబాద్ నగరానికి చెందిన కొందరు యువకులు హుక్కా సేవిస్తూ హంగామా సృష్టించారు. దీంతో పక్కా సమాచారం అందుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఎంఆర్ జి ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించారు. ఈ మేరకు హుక్కా సేవిస్తూ పట్టుబడిన 12 మంది యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్దనుండి హుక్కా సేవించేందుకు ఉపయోగించిన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన యువకులంతా హైదరాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. డీజే హోరుతో అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తూ ఇబ్బందులు సృష్టిస్తున్నారని కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దాడులు నిర్వహించి ఎం ఆర్ జి ఫామ్ హౌస్ లో సేవిస్తున్న 12 మంది యువకులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఫామ్హౌస్ నిర్వాకులపై సైతం కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

**ఫామ్ హౌస్ ల ముసుగులో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చర్యలు చేపడతాం - సిఐ నరేందర్ రెడ్డి హెచ్చరిక**

శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా సరే ఫామ్ హౌస్ ల ముసుగులో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నట్లు తెలిస్తే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఫామ్ హౌస్ లపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని ప్రకటించారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE